

130 మొబైల్ ఫోన్ల రికవరీ

కామారెడ్డి టౌన్, జూలై 5(ఆంధ్రజ్యోతి): జిల్లాలో చోరీకి గురైన 130 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. పోయిన సెల్‌ఫోన్ల పట్ల అశ్రద్ధ వహిస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. మొబైల్‌పోయిన లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీసుస్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వాలన్నారు. ఐఎంఈఐ వివరాలు సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో బ్లాక్ చేయడం వల్ల పోగొట్టుకున్న మొబైల్ సులభంగా దొరికే అవకాశం ఉంటుందని తెలిపారు. రికవరీ చేసిన ఫోన్ల వివరాలు బాధితులకు తెలియజేశామన్నారు.



రిజర్వేషన్లపై.. టెన్షన్!

- త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు
- ఎన్నికలకు సిద్ధమవుతున్న ప్రధాన పార్టీలు
- సమరోత్సాహంలో ఆశావహులు
- గ్రామాల్లో వేడెక్కిన రాజకీయం
- రిజర్వేషన్‌లపై చిక్కుముడి వీడేనా?
- రిజర్వేషన్‌లు ఎలా ఉంటాయనే దానిపైనే సర్వత్రా చర్చ
- జిల్లాలో 536 గ్రామ పంచాయతీలు
- 25 జడ్పీటీసీ, 237 ఎంపీటీసీ స్థానాలు

కామారెడ్డి, జూలై 5(ఆంధ్రజ్యోతి): ఓ వైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆరాటం మరోవైపు తమకు పట్టున్న గ్రామం వార్డు రిజర్వేషన్ ఎలా ఉంటుందోననే ఆందోళన ఇవ్వన్నీ ఆశావహులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరో మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించడంతో ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గ్రామ పంచాయతీలతో పాటు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రధాన పార్టీలు సైతం స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలంటూ శ్రేణులను సిద్ధం చేస్తోంది. దీంతో గ్రామాల్లో రాజకీయం వేడెక్కుతోంది. గ్రామ, మండల స్థాయి నాయకులంతా రిజర్వేషన్‌లు అంచనా వేయడంలో నిమగ్నమయ్యారు. మరో నెల రోజుల్లో రిజర్వేషన్ల చిక్కుముడి వీడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఏడాదికి పైగా ప్రత్యేకాధికారుల పాలనలోనే..

2019లో జిల్లాలోని 526 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా ఆ ఏడాది ఫిబ్రవరి 2న పాలకవర్గాలు కొలువుదీరాయి. వీరి పదవి కాలం 2024 ఫిబ్రవరి 1న ముగిసింది. దీంతో 16 నెలలుగా పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. దీంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది. పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుండగా రిజర్వేషన్‌లు ఖరారు కాకపోవడంతో వాయిదా పడు తూ వస్తున్నాయి. ఇటీవల హైకోర్టు సెప్టెంబరు నెలలోపు ఎన్నికలు నిర్వహి ంచాలని ఆదేశించగా ఆ దిశగా ప్రభుత్వం నుంచి ప్రయత్నాలు మొదలయ్యాయి. అలాగే జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవికాలం ముగిసి ఏడాది దగ్గర పడుతోంది. 2024 జూలై మొదటి వారంలో వీరి పదవి కాలం ముగిసింది. ఇప్పటి వరకు ప్రత్యేకా ధికారుల పాలనలోనే జిల్లా, మండల పరిషత్‌లు కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

నెల రోజుల్లో తేలనున్న లెక్కలు

హైకోర్టు తీర్పు నేపథ్యంలో వచ్చే నెల రోజుల్లో వార్డులు, సర్పంచ్ స్థానాల రిజర్వేషన్‌లు ఖరారు కానున్నాయి. జిల్లాలో ప్రస్తుతం 536 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గత ఎన్నికల్లో 526 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఇటీవల మరో 10 కొత్త గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నుంచి ఆమోదం లభించింది. నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలతో పాటు మొత్తం 536 గ్రామ పంచాయతీలకు ఈ సారి ఎన్నికలు నిర్వహి ంచనున్నారు. ఇందులో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు రిజర్వేషన్‌లు ఖరారు అయ్యాక గ్రామాల్లో రాజకీయం మరింత వేడెక్కనుంది. త్వరలోనే ప్రభుత్వం జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు కూడా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో మొత్తం 22 జడ్పీటీసీ, 236 ఎంపీటీసీ స్థానాలకు 2019 మే నెలలో ఎన్నికలు నిర్వహించారు. అయితే డోంగ్లీ, మహ్మద్‌నగర్, పల్వంచ మూడు కొత్త మండలాలు ఏర్పడడంతో జడ్పీటీసీ స్థానాలు 25కు చేరాయి. అదేవిధంగా ఒక ఎంపీటీసీ స్థానం పెరుగగా వాటి సంఖ్యలో 237కు చేరింది. మే 2024లో పాలకవర్గాల గడువు తీరిపోయింది. ఈ ఎన్నికలతో పాటే జిల్లాలో 25 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమాచారం.

రిజర్వేషన్లపై చిక్కుముడి వీడేనా?

పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిశాక ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నా వార్డులు, సర్పంచ్ స్థానాల రిజర్వేషన్ల మార్పుతో సాధ్యం కాలేదు. 2019 ఎన్నికల సందర్భంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ చట్టం 2018ని తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం చేసిన రిజర్వేషన్లు 10 ఏళ్ల పాటు కొనసాగాలి అంటే ఈసారి కూడా గత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించడంతో రిజర్వేషన్లను మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్ల ఖరారుపై బీసీ కమిషన్ కసరత్తు చేస్తోంది. చట్టసభల్లో బిల్లు ఆమోదం పొందడంతో రిజర్వేషన్ల మార్పు తప్పనిసరి కానుంది. రిజర్వేషన్ల జాప్యం కారణంగా స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయి.

గతంలో పరిషత్ రిజర్వేషన్‌లు ఇలా..

2019 ఎన్నికల్లో నిర్వహించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో రిజర్వేషన్‌లు ఇలా ఉన్నా యి. 22 జడ్పీటీసీ స్థానాల్లో మహిళలకు 11 స్థానాలు రిజర్వ్ కాగా పురుషులకు 11 కేటాయించారు. ఇందులో ఎస్టీలకు 2 కేటాయించగా ఒకటి మహిళ, మరొకటి జనరల్‌గా రిజర్వ్ అయింది. ఎస్సీలకు 4 స్థానాలు కేటాయించగా రెండు మహిళలకు మరో 2 జనరల్‌గా కేటాయించారు. బీసీలకు 5 రిజర్వ్ కాగా ఇందులో 3 మహిళలకు 2 జనరల్‌గా రిజర్వ్ అయ్యాయి. జనరల్‌గా 11 స్థానాలు రిజర్వ్ కాగా మహిళలకు 5, జనరల్‌గా 6 రిజర్వ్ అయ్యాయి. 236 ఎంపీటీసీ స్థానాలలో 123 మహిళలకు, 113 జనరల్ రిజర్వ్ అయ్యాయి. ఇందులో ఎస్టీలకు 21 స్థానాలు రిజర్వ్ కాగా మహిళలకు 16, జనరల్‌గా 5 రిజర్వ్ అయ్యాయి. ఎస్సీలకు మొత్తం 39 కేటాయించగా ఇందులో 19 మహిళలకు, 20 జనరల్ రిజర్వ్ అయ్యాయి. బీసీలకు మొత్తం 63 స్థానాలు కేటాయించగా ఇందులో మహిళలకు 36 జనరల్ 27 స్థానాలు రిజర్వ్ అయ్యాయి. జనరల్‌గా 113 స్థానాలు కేటాయించగా 52 మహిళలకు 61 జనరల్‌గా రిజర్వ్ అయ్యాయి. ఎంపీపీ మొత్తం 22 స్థానాలు ఉండగా ఇందులో మహిళలకు 12, జనరల్ 10 రిజర్వ్ అయ్యాయి. ఇందులో ఎస్టీలకు 2 కేటాయించగా మహిళలకు 1, జనరల్‌గా 1 రిజర్వ్ అయ్యాయి. ఎస్సీలకు నాలుగు కేటాయించగా ఇందులో మహిళలకు 2 జనరల్‌గా 2,బీసీలకు మొత్తం 5 కేటాయించగా ఇందులో మహిళలకు 3 జనరల్ 2 రిజర్వ్ అయ్యాయి. అన్ రిజర్వ్‌గా 11 స్థానాలు కేటాయించగా ఇందులో 6 మహిళలకు 5 జనరల్‌గా రిజర్వ్ అయ్యాయి.

ఆలోచన ఘనం.. ఆచరణ శూన్యం

- రైతు వేదికల నిర్మాణాలను చూసి నివ్వెరపోతున్న రైతులు
- జిల్లాలో 80 శాతం భవనాలు నిరుపయోగమే..



7

ప్లాస్టిక్‌పై నిషేధం ఏదీ?

- పలు దుకాణాల్లో బ్యాన్ చేసిన సింగిల్ యూజ్ కవర్లను గుర్తించిన అధికారులు
- పూర్తిస్థాయిలో నిషేధం అమలు జరిగేనా?



7

అస్తవ్యస్తంగా ప్రధాన రహదారులు

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- చిన్నపాటి వర్షాలకే చిత్తడవుతున్న రహదారులు
- గుంతలను పూడ్చి ప్రమాదాల నుంచి కాపాడాలని కోరుతున్న ప్రజలు



7



ఎస్పీతో పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లు

13 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

కామారెడ్డి టౌన్, జూలై 5(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్‌లలో పని చేస్తున్న కానిస్టేబుళ్ల 13 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి రావడంతో వారికి ఎస్పీ పదోన్నతి చిహ్నాన్ని అందించారు. లింగంపేట పోలీసుస్టేషన్‌లో పని చేస్తున్న రామేశ్వర్‌రెడ్డి, ఎల్లారెడ్డి పీస్‌లో పని చేస్తున్న మధుకర్, లింగంపేటలో పీఎస్‌లో పని చేస్తున్న దేవేందర్, దేవునిపల్లి పీఎస్‌లో పని చేస్తున్న రాజు, బిచ్కుంద పీఎస్‌లో పని చేస్తున్న సాయిలు, రాజుకుమార్, పీఆర్‌లో ఉన్న ప్రిన్స్‌బాబు, రాజంపేటలో పని చేస్తున్న అనిల్‌కుమార్, మాచారెడ్డిలో పని చేస్తున్న రామారావు, సీహెచ్ స్వామి, నాగిరెడ్డిపేటలో పని చేస్తున్న శ్రీనివాస్, వీఆర్‌లో ఉన్న మహేందర్, దేవునిపల్లిలో పని చేస్తున్న సంజీవులు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుశాఖలో పదోన్నతులు బాధ్యతను పెంచడంతో పాటు సేవా ఉత్సాహాన్ని మరింత పెంచుతాయని తెలిపారు. ప్రజల సేవలో నిజాయితీగా విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠాపై పీడీయాక్ట్ నమోదు

దారి దోపిడీలు, దొంగతనాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర పార్థీ దొంగల ముఠా సభ్యులపై పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మహారాష్ట్రకు చెందిన చొండి అలియాస్ కూలీ పవర్, జాకి గుజ్జియ, హరీష్‌పవార్, అనురాగ్ రత్నప్పలను శనివారం నిజామాబాద్ సెంట్రల్ జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. కామారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్‌లలో దారి దోపిడీలు, దొంగతనాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులని తెలిపారు. ఒక సంవత్సరం కాలంపాటు జైలులో ఉండే అవకాశం ఉందని తెలిపారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను కలిసిన తెరవే ప్రతినిధులు

కామారెడ్డి టౌన్, జూలై 5(ఆంధ్రజ్యోతి): జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డిని తెరవే ప్రతినిధులు కలిసి తమ రచనలకు సంబంధించిన పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా తెరవే జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ జిల్లా సాహిత్యానికి సంబంధించి పుస్తకాలను భద్రపరిచేందుకు ప్రత్యేకంగా గ్రంథాలయంలో చోటును కల్పించాలని కవుల రచనలను వివిధ గ్రంథాలయాలకు పంపించే ఏర్పాటు చేయాలని కోరగా తప్పకుండా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కామారెడ్డి జిల్లా సాహిత్యం ఎంతో గొప్పదని సాహితీ వేత్తల కృషి అభినందనీయమని మరింత సాహితి కృషి చేసి జిల్లాను సాహితి రంగంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక జిల్లా ఉపాధ్యాక్షుడు పీతాంబర్, నాగభూషణం, కాసర్ల రామచంద్రం, కౌడి రవీందర్, తిరుపతిరావు, సంధ్య, సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య

- ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించడంతో పాటు చట్టాలు, సంక్షేమ పథకాలను వివరించాలి
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య
- కామారెడ్డి మెడికల్ కళాశాల నియామకాలపై విద్యార్థి సంఘాల ఫిర్యాదు
- కామారెడ్డి మున్సిపల్ ఎఫ్‌బీఓను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని అధికారులకు సూచనలు
- గాంధారి స్థలం విషయంలో అధికారుల పనితీరుపై ఫిర్యాదు

కామారెడ్డి టౌన్, జూలై 5(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సివిల్ రైట్స్‌డే కార్యక్రమాన్ని గ్రామం మధ్యలో నిర్వహించి ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి కోసం రూపొందించిన చట్టాలు, సంక్షేమ పథకాల గురించి సంపూర్ణ అవగాహనను కల్పించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ ల్యాండ్, అట్రాసిటి కేసులపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలో నమోదైన కేసులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు అవసరమైన కేసుల వివరాలు నివేదికలను అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. జూలై నెలాఖరులోగా పెండింగ్‌లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన కేసులను పరిష్కరించాలని తెలిపారు. ప్రతీ నెల చివరి వారంలో సివిల్ రైట్స్‌డేను, ప్రతీ మూడు నెలలకు ఒకసారి డీవీఎంసీ సమావేశాన్ని నిర్వహించి ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించడంతో పాటు విదేశీ విద్య, రాజీవ్ యువశక్తి వంటి పథకాల గురించి తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమాలకు తప్పకుండా తహసీల్దార్, ఎస్ఐ, జిల్లా అట్రాసిటీ కమిటీ సభ్యులు హాజరు కావాలని తెలిపారు. జిల్లాలో బెస్ట్ అవలేబుల్ స్కూళ్లకు సంబంధించి నిధుల అమలులో జాప్యం లేకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, స్కూళ్లలో విద్యార్థులకు యూనిఫాం, బుక్స్ అందించడంలో అలస్యం కాకుండా, పిల్లలకు ఎలాంటి భేషాజాలు లేకుండా చూడడంతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి జిల్లాలోని 3 స్కూళ్లను డీఈవో ఆధ్వర్యంలో పరిశీలించి ఆయా స్కూల్ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లోనే ఉపయోగించాలని, కాంట్రాక్ట్ పనులలో ఎస్సీ, ఎస్టీలకు వారి వాటాల ప్రకారం రిజర్వేషన్‌లు అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీలకు వారి రిజర్వేషన్ ప్రకారం వాటా కల్పించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించాలన్నారు. దేవునిపల్లిలో నడిపిస్తున్న లింగంపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్‌ను లింగంపేటలోనే నిర్వహించేందుకు అనువైన ప్రైవేట్ బిల్డింగ్‌ను తాత్కాలికంగా చూడాలని, శాశ్వత గురుకుల భవనం నిర్మాణానికి స్థలాన్ని సేకరించాలని ప్రభుత్వం నుండి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. సదాశివనగర్ మండలం లింగంపల్లి, భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామాల్లో గల దళితుల భూముల సమస్యలను పరిష్కరించి వారి భూముల అభివృద్ధికి ఎస్సీకార్పోరేషన్

(మిగతా 8వ పేజీలో)

భూ భారతి సమస్యలను త్వరగా పరిష్కరించండి

పెద్ద కొడప్‌గల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మండలంలో గత భూ భారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి రెవెన్యూ అధికారులకు సూచించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్మయి మాట్లాడుతూ భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. దీంతో పాటుగానే మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పనితీరులో వేగం పెంచాలన్నారు. లబ్ధిదారులు ఇళ్లు కట్టుకునేలా ప్రోత్సహించడంతో పాటు, బిల్లులు సకాలంలో అందేలా చర్యలు



అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

తీసుకోవాలని సూచించారు. ఇక మండలంలోని బాబల్‌గాం గ్రామస్థులు తమ గ్రామానికి సంబంధించిన రేషన్ కార్డులలో డిలీట్ కావడం గాని, కొత్తగా చేర్చడం గాని రావడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో పాటుగానే గ్రామస్థులు వివిధ శాఖల పనుల నిమిత్తం జుక్కల్, కంగ్టి, పెద్ద కొడప్‌గల్ మండలాలకు వెళ్లాల్సి వస్తుందని, దీంతో తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని విన్నవించారు. దీంతో సమస్యలను విన్న సబ్ కలెక్టర్ రెవెన్యూ, రేషన్‌కు సంబంధించి సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇక ఇతర శాఖలకు సంబంధించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లి పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథం, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, డీటీ రవికాంత్, ఆర్ఐ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్‌లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు భవనాల పరిశీలన

మద్నూర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కోసం కేంద్రీయ విద్యాలయ సహాయ కమిషనర్ మంజునాథ్ ఆయా భవనాలను పరిశీలించారు. శనివారం మండల కేంద్రంలో రెండవసారి కేంద్రీయ విద్యాలయ సహాయ కమిషనర్ మంజునాథ్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయితో, డీఈవో రాజుతో కలిసి కేంద్రీయ విద్యాలయానికి అనుకూలమైన రెండు భవనాలను పరిశీలించారు. మండల కేంద్రంలో లెండి ప్రాజెక్టు సిబ్బంది కోసం గతంలో ఏర్పాటు చేసిన క్వార్టర్స్‌లలో కేంద్రీయ విద్యాలయ



అధికారులతో కలిసి భవనాలను పరిశీలిస్తున్న కేంద్రీయ విద్యాలయ డిప్యూటీ కమిషనర్

రెసిడెన్షియల్ కోసం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన భవనం కేంద్రీయ విద్యాలయం కోసం పరిశీలించారు. కేంద్రీయ విద్యాలయానికి అవసరమైన రెసిడెన్షియల్ కోసం 11 గదులు ఉన్న లెండి ప్రాజెక్టుతో పాటు విద్యా బోధన కోసం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయడంతో తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సైతం ఈ పాఠశాలలో చదువుకునే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. ఆయనతో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, తహసీల్దార్ ముజీబ్ తదితరులు ఉన్నారు.

పునః ప్రారంభమైన ప్రాథమిక పాఠశాల

భిక్కనూరు, జూలై 5(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని మోటాట్‌పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల పునఃప్రాంభమైనట్లు ఎంఈవో రాజ్ గంగారెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012-13లో జీరో ఎన్రోల్‌మెంట్ కారణంగా పాఠశాల మూతపడగా తిరిగి జిల్లా విద్యాధికారి రాజు సహకారంతో ప్రభుత్వానికి విన్నవించగా 28 మంది విద్యార్థులతో గ్రామంలో తిరిగి ప్రాథమిక పాఠశాల ప్రారంభమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను అన్ని వసతులు, సౌకర్యాలున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ మేరకు డీఈవో, ఎంఈవోకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికుల బకాయి వేతనాలపై ఎమ్మెల్యేలతో మాట్లాడిస్తా

● ఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ



బోధన్‌లో నిజాంషుగర్స్ కార్మికులతో మాట్లాడుతున్న ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

బోధన్‌రూరల్,జూలై5(ఆంధ్రజ్యోతి): నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ కార్మికులకు రావాల్సిన బకాయి వేతనాల కోసం తమ పార్టీ ఎంఐఎం ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో మాట్లాడిస్తానని, కార్మికుల తరపున పోరాడుతామని ఎంఐఎం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ హామీ ఇచ్చారు. శుక్రవారం బోధన్ పట్టణానికి విచ్చేసిన ఎంఐఎం అధినేతను నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ కార్మికులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ కార్మికులతో మాట్లాడి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు రావాల్సిన వేతన బకాయిలపై ఎంఐఎం ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో మాట్లాడిస్తానని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షులు మీర్ ఇలియాజ్ అలీ, కార్మిక సంఘాల నాయకులు ఉపేందర్, బాలకృష్ణ, ఎం.శ్రీనివాస్, దేవిదాస్ తదితరులున్నారు.

ఆర్మూర్‌లో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం



మాట్లాడుతున్న ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి

ఆర్మూర్ టౌన్, జూలై,5 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్ నగర్‌లో శనివారం రాత్రి కమ్యూనిటి కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. సైబర్, క్రైం బారిన పడిన వారు తక్షణమే 1930 కు డయాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఇళ్లు అద్దెకు ఇవ్వవద్దని అన్నారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తల్లిదండ్రులు మైనర్‌లకు వాహనాలు ఇవ్వవద్దని హెచ్చరించారు. వాహనాలు నడుపుతూ మైనర్‌లు పట్టుబడితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాలనీలో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ, రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.

పరారైన ఖైదీని పట్టుకున్న పోలీసులు

● అరెస్టు, రిమాండ్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



పారిపోయిన ఖైదీని రిమాండ్‌కు తరలిస్తున్న పోలీసులు

బోధన్‌రూరల్,జూలై5(ఆంధ్రజ్యోతి): పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్న ఖైది డబ్బులతో పరారీ అనే వార్తకు పోలీసులు స్పందించారు. జూన్ 30 న ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి స్పందించి పోలీసులు ముమ్మర గాలింపులు చేపట్టారు. ఎట్టకేలకు పరారైన ఖైదిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని సెంట్రల్ జైలులో భార్యను చంపిన కేసులో ఖైది జీవన్ జీవిత ఖైది అనుభవిస్తున్నాడని పేర్కొన్నారు. వర్ని మండలం సైద్‌పూర్ గ్రామానికి చెందిన కాట్రోత్ జీవన్ గత 18నెలల నుండి పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్నాడని తెలిపారు. జూన్ 29వ తేదిన పట్టణ శివారులోని జైలు డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన భారత్ పెట్రోల్ బంక్‌లో పనులు ముగించుకుని మధ్యాహ్నం 1:30గంటల సమయంలో పెట్రోల్ బంక్ నుండి బైక్‌పై పరారీ అయ్యాడని తెలిపారు. జైలు అధికారులు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పారిపోయిన ఖైదిని తిరుపతిలో ఉన్నాడన్న పకడ్బంది సమాచారం మేరకు బోధన్ పోలీసులు వెళ్లి చాకచక్యంగా తిరుపతి దేవస్థానం ఆవరణలో పట్టుకుని బోధన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారన్నారు. అనంతరం ఖైదిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

నేటితో ముగిసిన ఎన్‌సీసీ క్యాడెట్ శిక్షణ



ముగింపు కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎడపల్లి,జూలై05(ఆంధ్రజ్యోతి):మండలంలోని జానకంపేట గ్రామ శివారులో గల కమిషనరేట్ ట్రైనింగ్ సెంటర్‌లో 12వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో జూన్ 27 నుంచి జులై6 వరకు ఎన్‌సీసీ వార్షిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పది రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసిందని క్యాపు కమాండెంట్ లెఫ్ట్ కల్నల్ విష్ణుప్రసాద్ నాయర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పదిరోజుల శిక్షణ సమయంలో క్యాడెట్‌లను నాలుగు భాగాలుగా విభజించడం జరిగిందని,ఆల్ఫా,బ్రావో, చార్లీ, డెల్టాలుగా విభజించి ఫైరిం గ్, బెస్ట్ క్యాడెట్ ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతు లు అందించడం జరిగిందన్నారు. శిక్షణ శిబిరంలో 600 మంది క్యాడెట్‌లు పాల్గొన్నారని వీరికి వెపన్ ట్రైనింగ్, పర్సనల్ హైజీన్, మ్యాప్ రీడింగ్, ఎఫ్‌సీబీసీడ్రిల్ మొదలగు వాటిపై శిక్షణ ఇవ్వడం జరిగింద న్నారు. ముగింపు కార్యక్రమాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించా యన్నారు. ఈ పది రోజుల్లో నేర్చుకున్న విషయాలపై సబ్జెక్టు పరంగా సర్టిఫికేట్ పరీక్షల్లో రాణించాలని, త్వరలో రిపబ్లిక్ డే సెలక్షన్స్ జరుగుతా యని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల న్నారు. యువత ముఖ్యంగా ఎన్‌సీసీ క్యాడెట్ క్రమ శిక్షణతో నడుచుకుని దేశా నికి ఉపయోగ పడే పౌరులుగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్ర మంలో 12వ బెటాలియన్, ఎన్‌సీసీ క్యాడెట్స్, ఎన్‌సీసీ అధికారులు ఉన్నారు.

మండలంలో మూడు డెంగ్యూ కేసులు నమోదు

కోటగిరి,జూలై5(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలో మూడు డెంగ్యూ కేసులు నమోదైనట్లు ఎంపీవో చందర్ తెలిపారు. కోటగిరి మండల కేంద్రంలో ఇద్దరు, కొత్తపల్లిలో ఒకరు డెంగీ బారిన పడినట్లు ఆయన తెలిపారు. తీవ్ర జ్వరంతో బాధపడుతున్న ముగ్గురు బోధన్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ నిర్ధారణ అయినట్లు ఎంపీవో తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా అవగాహన కల్పిస్తామని ఎంపీవో తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులు



నందిని



రచన



పీవీ అస్మిత



చరణ్ తేజ్



అశ్వంత్



ముస్కాన్

వేల్పూర్ , జూలై,5 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినిలు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్‌ఎం శివాజీ తెలిపారు. ట్రిపుల్ ఐటీకి ఎంపికైన ఎం. రచన,శివాణీ, డి. నందినిలు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం శివాజీతో పాటు ఉపాధ్యాయులు అభినం దించారు.

ఆలూర్: ఆలూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి బాసర ట్రిపుల్ ఐటీకి 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈవో నరేందర్ తెలిపారు. ఆలూర్ పాఠశాల నుంచి 10మంది, కల్లెడ నుంచి ముగ్గురు, మిరాపల్లి పాఠశాల నుంచి ఇద్దరు, గుత్ప పాఠశాల నుంచి ఒకరు ఎంపికయ్యారని ఆయన తెలిపారు.

డొంకేశ్వర్:డొంకేశ్వర్ మండలం నుండి బాసర ట్రిబుల్ ఐటీకి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 41 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. గతంలో కంటే ఎక్కువగా ఎంపిక కావడంతో ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అత్యధికంగా డొంకేశ్వర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల నుండి 26 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. తొండకుర్ ప్రభుత్వ పాఠశాల నుంచ 9 మంది, నికల్పూర్ ప్రభుత్వ పాఠశాల నుంచి 5గురు, గాదెపల్లి పాఠశాల నుంచి 1 విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యశాఖ అధికారి రామకృష్ణ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు.

మాక్లూర్:మండలంలోని గుత్ప గ్రామంలోని సీపీఆర్‌ఎం హైస్కూల్‌లో చదివిన విద్యార్థిని ఆదాంసాబ్ అనీసీ అనే విద్యార్థిని బాసర ట్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాలకరస్పాండెంట్ నిత్యనందం తెలిపారు.ఈసందర్భం గా కరస్పాండెంట్‌తో పాటు పాఠశాలసిబ్బంది శనివారం ఆమెకు శాలు వ కప్పి సత్కరించారు.ఈకార్యక్రమంలో సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ముప్కాల్: ప్రభుత్వ పాఠశాల నుంచి బాసర ట్రిపుల్ ఐటీకి 15 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంకు సంబంధించి బాసర ట్రిపుల్ ఐటీలో శుక్రవారం వెలువడిన ప్రవేశాలలో ముప్కాల్ ప్రభుత్వ పాఠశాల నుంచి 15 మంది విద్యార్థినిలు ఎంపిక కావడంతో ప్రధానోపాధ్యాయుడు విద్యార్థినిలను అభినందించారు.

నవీపేట: బాసర ట్రిబుల్ ఐటీలో ప్రవేశానికి 8మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఎంఈవో అశోక్ తెలిపారు. జడ్పీహెచ్‌ఎస్ నాళేశ్వర్‌కు చెందిన కే.శివరాణి, నిరోష, బీ.తేజశ్విని, సీహెచ్ మణి దీక్షిత, జడ్పీహెచ్‌ఎస్ బినోలకు చెందిన కన్నం భవాని, కే.సింధూష, టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్‌జేసీ నవీపేటకు చెందిన ఎం.లావణ్యలు ఎంపికయ్యారని ఎంఈవో పేర్కొన్నారు.

మోర్తాడ్: మండలంలోని తిమ్మాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పీవి అస్మిత బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించుకుందని పాఠశాల పీఈటీ సిందూజ తెలిపారు. ఈ సందర్భంగా అస్మితను పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

బోధన్‌రూరల్: ఆర్‌జేయూకేటీ ట్రిబుల్ ఐటీ బాసర ప్రవేశాల కొరకు శుక్రవారం వెలువడిన ఫలితాలలో సాలూర మండల కేంద్రంలోని ప్రజ్ఞశ్రీ హైస్కూల్ విద్యార్థి చరణ్ తేజ్ ఎంపికయ్యారు. ట్రిబుల్ బాసరలో సీటు సాధించిన విద్యార్థి చరణ్ తేజ్ పాఠశాల కరస్పాండెంట్ లతారాజు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష ఫలితాలలో చరణ్ తేజ్ 600మార్కులకు గాను 582మార్కులు సాధించాడని పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల్లో 120మార్కులకు గాను 108మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 249వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటారన్నారు. ట్రిబుల్ ఐటీలో తమ విద్యార్థి సీటు సాధించడం అభినందనీయమని విద్యార్థితో పాటు తల్లిదండ్రులకు కూడా అభినందించారు.

రెంజల్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అశ్వంత్, ముస్కాన్‌లు బాసర ట్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు తెలిపారు. 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించి బాసర ట్రిబుల్ ఐటీకి ఎంపిక కావడం అభినందనీయమని విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందానికి ఎంఈవో ఆంజనేయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, తపస్ మండల అధ్యక్షులు అరుణ్, ఉపాధ్యాయులు భూమయప్ప, సుధాకర్, గంగాధర్, శేఖర్, నరేందర్, ముత్తయ్య, కమర్ ఉన్నీసా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

వేధింపులను భరించలేక భర్తను హతమార్చిన భార్య

● మినార్‌పల్లిలో దారుణ ఘటన

బోధన్‌రూరల్,జూలై5(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని మినార్‌పల్లి గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. భర్తను కట్టుకున్న భార్యనే అతి కిరాతంగా హత్య చేసింది. భర్త నిత్యం వేధింపులు పెట్టేవాడని భరించలేకే పదునైన గడ్డపారతో శుక్రవారం అర్థరాత్రి పొడిచి చంపడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. ఈ ఘటనపై బోధన్ రూరల్ ఎస్‌ఐ మచ్చేందర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మృతి చెందిన దేశ్యానాయక్(57) భార్య సాలుబాయి శుక్రవారం రాత్రి భార్యభర్తల మధ్య వివాదం నెలకొందన్నారు. మాట మాట పెరగడంతో సాలుబాయి పక్కనే ఉన్న పదునైన గడ్డపారతో శరీరం, తలపై, మర్మాంగాలపై ఇష్టం వచ్చినట్లు పొడవడంతో తీవ్ర గాయాలపాలై ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా అరుపులు విన్న స్థానిక కాలనీవాసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారన్నారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించిన అనంతరం మృతి చెందినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.మృతుడు దేశ్యానాయక్ ఎటువంటి పని చేయకుండా చెడు అటవాట్లకు, మద్యానికి బానిసై నిత్యం భార్య సాలుబాయిని వేధిస్తూ ఉండేవాడన్నారు. వీరికి ముగ్గురు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నాడని పేర్కొన్నారు. కూతుర్లు సంగీత, అనిత, సునీతలకు వివాహమై వారి ఇళ్లలో ఉంటున్నారన్నారు. కొడుకు వసంత్ ఇంట్లోనే ఉంటాడని ఎస్‌ఐ వివరించారు. ఇరువురి మధ్య తరుచు గొడవలు జరగడంతో విసిగిపోయిన భార్య సాలుబాయి శుక్రవారం ఈ దారుణ హత్యకు పాల్పడిందన్నారు. దేశ్యానాయక్‌ను హతమార్చిన భార్య సాలుబాయిని అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నామన్నారు. హత్య ఏ కోణంలో జరిగింది, ఏ విధంగా జరిగింది, ఇంకా ఎవరైనా హస్తం ఉందా తదితర అంశాలపై విచారిస్తున్నామన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందని, పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. ఘటన స్థలాన్ని బోధన్ ఏసీపీ శ్రీనివాస్, రూరల్ సీఐ విజయ్‌బాబు పరిశీలించారు.



దేశ్యానాయక్(ఫైల్)

● గ్రామంలో విషాదఛాయలు

బోధన్ మండలంలోని మినార్‌పల్లి గ్రామంలో శుక్రవారం విషాద చాయలు అలుముకున్నాయి. నిత్యం అందరితో కలిసిమెలిసి ఉండే దేశ్యానాయక్‌ను భార్య గొంతుకోసి చంపడం దారుణమన్నారు. మృతుడి కూతుర్లు, బంధువులు తండ్రి మృతి చెందడంతో వారి రోదనలు మిన్నంటాయి. ఎలాంటి హత్య ఘటన మినార్‌పల్లిలో చోటు చేసుకోవడం దారుణమన్నారు. హత్యకు గల కారణాలను పూర్తి స్థాయిలో అన్వేషించాలని కోరారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

మాక్లూర్, జూలై,5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నర్సింగ్ స్కూల్ నందు విద్యార్థులకు శనివారం సైబర్ నేరాల గురించి మాక్లూర్ ఎస్సై రాజశేఖర్ అవగాహన కల్పించారు. షీటీం. మహిళలు, బాలికలపై జరిగే సైబర్ నేరాల గురించి యాంటి ర్యాగింగ్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ రమేష్, ఇంచార్జి ప్రిన్సిపాల్ సరళ, సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

పెర్కిట్‌లో మట్కారాయుళ్ల అరెస్టు

ఆర్మూర్‌టౌన్, జూలై,5 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో ముగ్గురు మట్కా రాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారా యణ తెలిపారు. శుక్రవారం రాత్రి ఆన్‌లైన్ ద్వారా మహరాష్ట్రకు చెందిన గోల్ అనే వ్యక్తితో మట్కా ఆడుతున్న ఎజాస్, అబిద్, జాకీర్ హుస్సెన్‌లను పట్టుకుని వారి వద్దనుంచి రూ. 6వేల నగదు, మూడు సెల్‌ఫోన్‌లను స్వా.దీన పరుచుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

కోటగిరి,జూలై5(ఆంధ్రజ్యోతి):పొతంగల్ మండలంలోని కొడిచర్ల గ్రామానికి చెందిన మహదేవి(28)అనే వివాహిత ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కోటగిరి ఎస్సైసునీల్ తెలిపారు. మహదేవికి కొడిచర్లకి చెందిన సుధాకర్‌తో నాలుగేళ్ల క్రితం వివాహం జరిగింది.కొద్దిరోజుల క్రితం ఆమెగర్భంతో ఉన్నప్పుడు నాలుగు నెలలో శిశువు ఆరోగ్యం సరిగ్గా లేక అబార్షన్ అయింది. ఈసంఘటనతో తీవ్ర మనస్థాపానికి గురైన మహదేవి శుక్రవారం రాత్రిఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది.మృతురాలి తండ్రిశింగారే స్వామ్రాట్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఫ్యాక్టరీ గేటు ఎదుట నిరసన

బోధన్‌రూరల్,జూలై5(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ ఎదుట శనివారం కార్మిక సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి కార్మికులకు రావాల్సిన వేతన బకాయిలతో పాటు సర్వీస్ ఉన్నంత వరకు సెటిల్‌మెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవంపై అవగాహన

రెంజల్,జూలై5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాగేపల్లి గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటారు. గ్రామంలోని చెరువు కట్ట వద్ద గ్రామస్థులతో కలిసి 2వేల ఈత మొక్కలను నాటడం జరిగిందని ఎక్సైజ్ ఎస్సై షేక్ జలీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు సాయిబాబాగౌడ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

మోస్రా: మండల కేంద్రంలోని అటవీశాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం జీపీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు మొక్కలు నాటడం వాటిని కాపాడటం అదే విధంగా ఆరోగ్యానికి ఉపయోగపడే మొక్కలు గురించి వాటి ఉపయోగం వివరించి నాటే పద్దతులు అటవీశాఖ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో అంబర్ సింగ్, అటవీశాఖ వర్ని రేంజ్ అధికారి గంగాధర్, సెక్షన్ అధికారి కోటేష్ జాదవ్, బీట్ అధికారి హుస్సేన్, పంచాయతీ కార్యదర్శులు శ్రావణ్, రాజశేఖర్, భూమేష్, సౌమ్య, మహేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



మొక్కలను పంపిణీ చేస్తున్న ఎక్సైజ్ ఎస్ఐ

నకిలీ గడ్డి మందుతో వందల ఎకరాల్లో ఎండిన సోయాపంటలు



కమ్మర్‌పల్లిలో గడ్డి మందు డబ్బాలతో ఆందోళనకు దిగిన బాధిత రైతులు

కమ్మర్‌పల్లి,జూలై 5(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రలోని ఎరువులడీలర్ వద్ద కొనుగోలు చేసిన గడ్డి మందు పనిచేయకపోగా కమ్మర్‌పల్లితో పాటు చుట్టు పక్కల గ్రామాలలో గడ్డిమందుల వాడిన రైతులకు చెందిన వందలాది ఎకరాల్లో సోయాపంట మాడిపోయిందని బాధితరైతులు శనివారం ఎరువుల దుకాణముందు గడ్డిమందు డబ్బాలతో ధర్నాకు దిగారు. గత15 రోజుల క్రితం మండలంలోని వివిధ గ్రామాల రైతులకు రెండు కంపెనీలకు చెందిన వివిధ రకాల గడ్డిమందులు విక్రయించాడని వీటిని కలిపి పిచికారిచేయాలని సూచించడంతో రైతులు అదేపద్దతిన చల్లామని కొండనాలుకకు మందువేస్తే ఉన్ననాలుక ఊడిదన్నచందంగా గడ్డి చావలేదు కాని గడ్డిమందు చల్లితే వందల ఎకరాల్లో సోయాపంట మాడిపోయిందని రైతులు లబోదిబోమంటున్నారు. ఈదేంటని ప్రశ్నించిన ఉప్లూర్ గ్రామ రైతుల పంటలను పరిశీలించి ఎకరాన 11 వేల 5వందలు నష్టపరిహారం ఇవ్వడానికి షరతులతో ముందుకువచ్చాడని కాని డీలర్‌వద్ద కొనుగోలు చేసిన హసాకొత్తూర్, కమ్మర్‌పల్లి గ్రామాతో పాటు జగిత్యాల జిల్లా డబ్బా, అమ్మక్కపేట తదితర గ్రామాల రైతులు నష్టపరిహారం చెల్లించాలని శనివారం జరిగిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ విషయమై ఫోన్‌లో మండల వ్యవసాయాధికారికి సమాచారం అందించారు. ఈ విషయమై అటు పోలీసులకు, ఇటు వ్యవసాయాధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు అవారి శుభాష్, పడిగెల ప్రవీన్ , గడ్డం శ్రీధర్, పుప్పాల శ్రీధర్, గజేందర్, సుంకెట రఘుపతితో పాటు వివిధ గ్రామాలకు చెందిన బాధిత రైతులు ధర్నాలో పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థినులకు అస్వస్థత

● ఏఎన్‌ఎంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

రుద్రూరు,జూలై5(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంబం(ఆర్) గ్రామ శివారులో గల మోడల్ కళాశాల వసతి గృహంలో 8మంది విద్యార్థినులకు శుక్రవారం రాత్రి ఫుడ్ పాయిజన్ అయి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే విద్యార్థినులను వర్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వసతి గృహ ఏఎన్‌ఎం విద్యార్థినులకు భోజనం చేయకముందు ఐరన్ మాత్రలు వేసుకోమని ఇచ్చారని, దీని మూలంగానే విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ అయిందని కళాశాల ప్రిన్సిపాల్ చిన్నప్ప తెలిపారు. ఏఎన్‌ఎం నిర్లక్ష్యం మూలంగా విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ అయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. డీఈవో వెంటనే స్పందించి ఏఎన్‌ఎంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు బైరాపూర్ రవీందర్ గౌడ్, పుట్ట భాస్కర్ కోరారు.

తల్వేద,కంఠం రోడ్ల వెడల్పునకు నిధుల మంజూరు కోసం వినతి



హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షులు మహేష్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నందిపేట, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంఠం, తల్వేద ఆర్ అండ్‌బీ రోడ్ల వెడల్పుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ, తెలంగాణ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సీనియర్ నాయకులు పొద్దుటూరి పూర్ణచందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహేష్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. సింగిల్ లైన్ రోడ్లతో ప్రతీ రోజు ప్రమాదాలు జరిగి, ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. అందుకోసం డబుల్ లైన్ రోడ్ల నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే పంట పొలాల్లో రైతుల సౌకర్యార్థం మొరం రోడ్లు వేయాలని అందుకోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు, ఆర్మూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పిప్పెర సాయరెడ్డి, సీనియర్ నాయకులు రాజేందర్ తదితరులు ఉన్నారు.

తొర్లికొండలో ఘనంగా స్వామివారి పల్లకీ సేవా

జక్రాన్‌పల్లి , జూలై,5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తొర్లికొండ గ్రామంలో శనివారం శ్రీ వెంకటేశ్వర్ స్వామి దేవాలయం ఉత్సవాలను భక్తులు, గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి పల్లకిని కొండపై చుట్టు ప్రదక్షణ చేయించారు. అనంతరం ఆలయంలో గ్రామస్థులు, భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివద్ద భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ సంజీవ్ గౌడ్, ఆలయ కమిటి సభ్యులు, విడిసి సభ్యులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తమిళనాడు రైతు దినోత్సవానికి హాజరైన కోటపాటి

ఆర్మూర్‌రూరల్ , జూలై,5 (ఆంధ్రజ్యోతి): తమిళ నాడులోని క్రిష్ణగిరి జిల్లా కేం ద్రంలో శనివారం నిర్వహించిన తమిళనాడు రైతు దినోత్సవానికి దక్షిణ భారత రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కోటపాటి నర్సింహనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను సంఘటితం చేస్తు పసుపు బోర్డు సాధించడానికి ఇరవై ఏళ్లు ఉద్యమించి ఎట్టకేలకు నిజామాబాద్ కేంద్రంగా జాతీయ పసుపుబోర్డు సాధిం చుకున్నామని అన్నారు. దేశంలోని 20 రాష్ట్రాలలో పసుపుసాగు చేస్తు న్నారని ఆయన తెలిపారు. తమిళనాడులో పసుపు బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఇటీవల కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షాను కలిసి విన్నవించానన్నారు.సమావేశంలో రామగౌండర్, వెంకటేష్, వేణు, హన్మంత్ రాజ్, అశోక్ కుమార్, శుబ్రమణ్యంరెడ్డి, వేలాదిగా రైతులు పాల్గొన్నారన్నారు.

కేజీవీల్ ట్రాక్టర్ కిందపడి యువకుడి మృతి

నందిపేట, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శాపూర్ గ్రామ శివారులో అవుట్ల నరేష్(39) అనే యువకుడు కేజీవీల్ ట్రాక్టర్ కిందపడి మృతి చెందినట్లు ఏఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. వన్నెల్(కె) గ్రామానికి చెందిన అల్లూరి ప్రదీప్ రెడ్డి వ్యవసాయ పొలంలో కేజీవీల్ ట్రాక్టర్ బురదలో కూరుకుపోయింది. దాన్ని తీసే క్రమంలో ముందట ఉన్న విద్యుత్ స్తంభాన్ని ట్రాక్టర్‌తో ఢీకొట్టడంతో దాని పైన ఉన్న నరేష్ పొలం బురదలో పడిపోయాడు. ఆయన పై నుంచి కేజీవీల్ ట్రాక్టర్ వెళ్లడంతో నరేష్ అక్కడే మృతి చెందాడు. మృతుడు డొంకేశ్వర్ మండలం తొండాకూర్ గ్రామానికి చెందిన వాడని, ఆయన భార్య అవుట్ల పుష్పా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్

భీమ్‌గల్, జూలై,5 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో శనివారం విద్యార్థులకు మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నర్సింహస్వామి, పల్లె శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. అంతేకాకుండా అనేక వ్యాధుల బారీన పడి వారు ఇబ్బందులకు గురికాకుండా తల్లిదండ్రులకు కూడా క్షోభను కలిగిస్తున్నారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నివారణ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: యువత మాదక ద్రవాల్యల నుంచి దూరంగా ఉండాలని డిచ్‌పల్లి సీఐ వినోద్ అన్నారు. శనివారం మండలంలోని బ్రాహ్మన్‌పల్లి గ్రామ పరిధిలో గల గాంధీనగర్‌లో ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎండి మాలిక్ రహ్మాన్, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగు లాభదాయకం

ముప్కాల్ , జూలై,5 (ఆంధ్రజ్యోతి): వానకాలంలో వరి సాగుకు ప్రత్యామ్నాయంగా రైతులు ఆయిల్ పామ్ సాగుచేయడం వల్ల అధిక లాభాలు ఆర్జించవచ్చని బాల్కొండ డివిజన్ ఉద్యానవన అధికారి రుద్ర వినాయక్ సూచించారు. శనివారం ముప్కాల్ మండలంలోని నాగంపేట్‌లో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఆయిల్ ఫాం కంపెనీ ప్రతినిధులుసాయికిరణ్,రాజేందర్,రైతులురాజేశ్వర్,రాజు,ప్రవీణ్ ఉన్నారు.

భీమ్‌గల్‌లో జగన్నాథ రథయాత్ర

భీమ్‌గల్ , జూలై,5 (ఆంధ్రజ్యోతి): ఇస్కాన్ శాఖ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో జగన్నాథుని రథయాత్ర శనివారం నిర్వహించారు. పూలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంపై జగన్నాథుని ఆసీనులను చేసి బడా భీమ్‌గల్ చౌరస్తా నుంచి పట్టణ కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా రథయాత్ర నిర్వహించారు. హరి భక్తుల ప్రత్యేక భజనలతో కొనసాగింది.

ఎరువుల గోదాముల తనిఖీ

నవీపేట,జూలై5(ఆంధ్రజ్యోతి): నవీపేట సోసైటీ పరిధిలోని అబ్బాపూర్(ఎం), పోతంగల్, అభంగపట్నం, నవీపేటలలోని ఎరువుల గోదాములను శనివారం ఏవో నవీన్ కుమార్ తనిఖీ చేశారు. ఎరువులను ఈపాస్ యంత్రం ద్వారా పంపిణీ చేయాలని, పంటకు అవసరమైన మేరకు ఎరువులను అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. మండలంలో 50శాతం వరకు వరి నాట్లు పూర్తయ్యాయని ఏవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చక్రధర్, రాహుల్, విజయ్, వంశీ తదితరులున్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ఆర్మూర్ టౌన్, జూలై,5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని దేశాయి బీడీ కంపెనీలో తెలంగాణ ప్రగతి శీల బీడీవర్కర్స్ యూనియాన్ ఆధ్వర్యంలో శనివారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి నజీర్, తుర్పాటి శ్రీనివాస్, నిమ్మల నికిల్, గంగాధర్, రవి, రాజేశ్వర్, రా జేందర్, వినయ్, విక్రం, రమేష్, అశోక్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

ఆర్మూర్ రూరల్, జూలై,5 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బీడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో లావణ్య, కౌసల్య, లక్ష్మీ, బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

ఆలోచన ఘనం.. ఆచరణ శూన్యం

● రైతు వేదికల నిర్మాణాలను చూసి నివ్వెరపోతున్న రైతులు ● కామారెడ్డి జిల్లాలో 80 శాతం భవనాలు నిరుపయోగమే..

సదాశివనగర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): రైతు ప్రయోజనార్థం రూ.లక్షల వ్యయంతో నిర్మించిన రైతు వేదికలు మూడు నెలల ముచ్చటగానే మిగిలిపోతున్నాయి. గత ప్రభుత్వంలో రైతుల శ్రేయస్సు కోరుతూ రైతులందరూ కలిసి పంటలపై చర్చించుకోవడానికి అధికారుల సలహాలు, సూచనలు పొందడానికి అనువుగా స్థలం ఉండాలన్నా ఉద్దేశం తో రైతు వేదికలు నిర్మించడం జరిగింది. కొన్ని ప్రాంతాల్లో స్థలం అనువుగా లేకపోయినప్పటికీ నిర్మించాలన్న ఏకైక లక్ష్యంతో ఏదో ఒక చోట ప్రజలకు అందుబాటులో లేకపోయిన ప్రయోజనం లేకుండా పోతున్నాయి. కొన్ని ప్రాంతాలలో నిర్మించిన రైతు వేదికలె నిర్మాణ సమయంలో అధికారులు పట్టించుకోకపోవడం. నిర్దేశించిన గడువు సమయంలో నిర్మాణం పూర్తి కావాలన్నా ఒత్తిడితో కాంట్రాక్టర్లు అదే అదునుగా తీసకుని నాసిరకంగా నిర్మాణాలు చేపట్టడంతో కొన్ని రైతువేదికల వద్దకు రైతులు వెళ్లడానికి భయపడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి ఇందుకు నిదర్శనం సదాశివనగర్ మండలంలోని ధర్మారావేపేట్ రైతు వేదికను చూపవచ్చు.

కామారెడ్డి జిల్లాలో రైతు వేదికల నిర్మాణం

కామారెడ్డి జిల్లాలో 102 రైతువేదికలే నిర్మించగా ఒక్కో రైతువేదికకు కూ.22లక్షల వ్యయాన్ని ఖర్చు చేశారు. అన్నిరైతు వేదికలు నిర్మించినప్పటికీ జిల్లాలో రైతులు ఇతర అధికార కార్యక్రమాలు నిర్వహించడానికి 20శాతం మాత్రమే ప్రస్తుతం ఉపయోగపడుతున్నాయి అనేది వాస్తవం. రూ.22లక్షల వ్యయం ఖర్చు చేయడంపైఅధికారులకు పై స్థాయి నుంచి కింది స్థాయి అధికార యంత్రాంగానికి వాటాలు ఇవ్వాల్సి రావడంతో కాంట్రాక్టర్లు పూర్తిగా నాసిరకం సరుకులను వాడటంతో నిర్మించిన మున్నాళ్లకే శిథిలావస్థకు చేరుకోవడంతో రైతులు ఈ రైతు వేదికలోకి వెళ్లాలంటే భయంతో వణుకుతున్నారు.

రైతు వేదికలో కల్పించాల్సిన వసతులు.. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు ఇలా..

రూ.22లక్షల వ్యయంలో అన్నిహంగులతో రైతు వేదికలె నిర్మించాలన్నది గత ప్రభుత్వ ఆలోచన. నీటి వసతి, మరుగుదొడ్లు, చెట్టూ వాకింగ్ ట్రాక్, విద్యుత్ సౌకర్యం, పరిసరాలలో పచ్చదనం, రైతులకు సరిపడా కుర్చీల ఏర్పాటు అన్నది రైతు వేదికల నిర్మాణ లక్ష్యాలు. 80శాతం రైతువేదికలు గ్రామానికి దూరం ప్రాంతం రైతులకు అందుబాటులో లేకుండా నిర్మించడంతో రైతులు వెళ్లకపోవడానికి ప్రధాన కారణం. నిర్మించిన రైతువేదికల వద్ద మరుగుదొడ్లు, నీటి వసతి పూర్తిగా గాలికి వదిలేయడంతో ఏదైనా కార్యక్రమానికి వెళ్లాల్సి వచ్చినప్పుడు వసతులు లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. రైతు వేదిక చుట్టూ వాకింగ్ ట్రాక్ సరిగా నిర్మించక పోవడంతో వేసిన బెడ్ కుంగిపోవడం, టైల్స్ విచ్చలవిడిగా కుంగిపోవడం, వాటి కింద పాములు, తేళ్లు దర్శన మివ్వడంతో రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళా విస్తీర్ణ అధికారులు పనిచేయాల్సిన చోట వసతులు లేకపోవడం, అటవీప్రాంతాన్ని తలపిస్తుండటంతో రక్షణ లేక గ్రామాల్లోనే రైతులను కలిసి సమాచారం అందించే పరిస్థితి దాపురిస్తుంది.

వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసిన మిస్ ప్రయోజనమే

రైతులకు వ్యవసాయంపై సూచనలు పలు కార్యక్రమాలు నిర్వహించడానికి అవగాహన కోసం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేయడంతో వాటి నిర్వహణ వ్యవసాయ విస్తీర్ణాధికారులకు కత్తి మీద సాము లామారింది. రక్షణ లేనిస్థలంలో లక్షల రూపాలయల పెట్టుబడితో వీసీ సిస్టమ్ ఏర్పాటు చేయడంతో ఇటీవల సదాశజవనగర్ ఉత్తునూర్‌లో రక్షణ లేక వీసీ సిస్టమ్ దొంగిలించడం జరి గిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రతీ మంగళవారం వీసీ నిర్వహణ కార్యక్రమం ఉండటంతో రైతు వేదికలకు అటెండర్లు లేకపోవడంతో అధికారులే కుర్చీలు వేసుకోవడం, శుభ్రం చేసుకోవడం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి అందుబాటులో లేని ప్రాంతాల్లో నిర్మించడంతో రైతులు కూడా వీసీ ఉపయోగించుకోవడానికి ముందుకు రావడం లేదనేది పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


ధర్మారావుపేట్ రైతువేదిక పరిస్థితి

'ఆంధ్రజ్యోతి' ఫోకస్


రైతు వేదికలోని టాయిలెట్ల దుస్థితి ఇలా..


ప్రధాన గేటు ముందు పరిస్థితి


రైతు వేదిక భవన నిర్మాణంలో పగుళ్లు ఏర్పడిన దృశ్యం

ప్రతీ రైతు వేదికకు అటెండర్‌ను నియమించి వసతులు కల్పించాలి

- ఎర్రవాటి గంగారెడ్డి, రైతు పద్మాజీవాడి



నిర్మించిన ప్రతీ రైతు వేదికకు ఒక్కో అటెండర్‌ను నియ మించి రైతు వేదికలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి. రైతు వేదికల రక్షణపై దృష్టి సారించి వీసీ కార్యక్రమాన్ని నిరంతరం అందేవిధంగా అధికారులు కృషి చేయాలి. రైతువేదికలలో మౌలిక వసతులు ఏర్పాటు చేసి రైతు వేదికలను సత్వరమే మరమ్మ తులు చేపట్టి బాగు చేయాలి.


డోంగ్లి మండల కేంద్రంలో జలమయంగా మారిన గుంతలు

అస్తవ్యస్తంగా ప్రధాన రహదారులు

● ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

మద్నూర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): డోంగ్లి మండలంలో ప్రధాన రహదారులన్నీ అధ్వానంగా మారాయి. చిన్నపాటి వర్షం పడిన చిత్తడిగా మారుతుంది. రహదారులపై ఏర్పడిన గుంతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం గుంతలు పూడ్చి ప్రమాదాల నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. నిత్యం వందలాది మంది ప్రజలు డోంగ్లి నుంచి జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే భయం భయంగా వాహనాలు నడపాల్సిన పరిస్థితి నెలకొంది. డోంగ్లి మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ లేకపోవడంతో వర్షపు నీరు ప్రధాన రహదారి పైకి రావడంతో గుంతలుగా మారి రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. గుంతలు గమనించకపోవడంతో వాహన దారులు రాత్రి వేళల్లో ప్రమాదాలకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మారుమూల గ్రామాల రోడ్ల నిర్మాణానికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నా, గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు నిధులు కేటాయించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలు పడ్డ రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించినట్లయితే గ్రామీణ ప్రాంతాలలో రోడ్లన్నీ బాగు పడ తాయని ప్రజలు భావిస్తున్నారు. డోంగ్లి మండలం ఏర్పడి మూడేళ్లు కావస్తున్న ప్రధాన రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించక పోవడంతో రోడ్డుపై గుంతలు పడి ప్రజలు గుంతల్లో పడిపోతున్నారు. ఇప్పటికైనా అధి కారులు, నాయకులు స్పందించి రోడ్డుపై పడ్డ గుంతలను పూడ్చడానికి నిధులు విడుదలయ్యే విధంగా కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.


కుర్ల బిచ్కుంద వెళ్లే దారిలో ఏర్పడ్డ గుంతలు

ప్లాస్టిక్‌పై నిషేధం ఏదీ?

● పలు దుకాణాల్లో బ్యాన్ చేసిన సింగిల్ యూజ్ కవర్లను గుర్తించిన అధికారులు ● పూర్తిస్థాయిలో నిషేధం అమలు జరిగేనా..!?

కామారెడ్డిటౌన్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మానవ జీవితంలో ప్లాస్టిక్ వినియోగం తప్పనిసరిగా మారింది. టన్నుల కొద్దీ పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెనుముప్పుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడమే లక్ష్యంగా గతంలోనే చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గత రెండేళ్ల కిందట నుంచి 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించింది. దీంతో జిల్లాలోని ఎల్లారెడ్డి, బాన్సువాడ, కామారెడ్డి మున్సిపాలిటీలతో పాటు గ్రామ పంచాయితీలలో అమలు చేసేందుకు అధికారులు చర్యలు సైతం చేపట్టి పలు హోల్‌సేల్ దుకాణాలు, వ్యాపార సముదాయాలపై దాడులు చేసి సింగిల్‌యూజ్ కవర్లను, బ్యాగులను పట్టుకుని భారీ జరిమానాలు విధించారు. ప్రస్తుతం అటువైపు కన్నెతి చూడక పోవడంతో మళ్లీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్లాస్టిక్ కవర్లను, వస్తువులను అమ్మకాలు జరుపుతూనే ఉన్నారు. దీంతో కేంద్రప్రభుత్వం ఆదేశాలు ఎక్కడ కూడా అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. శనివారం సైతం 100 రోజుల ప్రణాళికలో భా గంగా అశోక్‌నగర్ ఏరియాలో పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టగా కమిషనర్ రాజేందర్‌రెడ్డి సింగిల్ యూజ్ కవర్లను గుర్తించారు.



శనివారం సింగిల్ యూజ్ కవర్లను గుర్తించిన మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌రెడ్డి

కామారెడ్డిలో విచ్చలవిడిగా అమ్మకాలు

కామారెడ్డి పట్టణంలోని 49 వార్డుల్లో దాదాపు లక్షన్నర వరకు జనాభా ఉంటుంది. జిల్లాలోని పలు మండలాలకు పారిశ్రామికంగా కామారెడ్డి పట్టణమే పెద్ద దిక్కుగా ఉంది. ఇక్కడి నుండి వివిధ వస్తువులు గ్రామాలకు సరాఫరా అవుతుంటాయి. వివిధ మండలాల నుంచి వ్యాపారులు ఇక్కడి నుంచే కావాల్సిన సామగ్రి కొనుగోలు చేస్తారు. దీంతో ప్లాస్టిక్ వస్తువుల హోల్‌సేల్ దుకాణాలు అధికంగానే ఉన్నాయి. ఇక్కడి హోల్‌సేల్ దుకాణాలనుంచే గ్రామాలకు అవసరమైన ప్లాస్టిక్ వస్తువులు సరాఫరా అవుతాయి. ఈ నేపథ్యంలో ఇక్కడి దుకాణాలపై గట్టి నిఘా ఉంచితే జిల్లాలో సగానికి సగం ప్లాస్టిక్ నిషేధం సులభమవుతుందనే అధికారులు ఆలోచన చేశారు. వీటితో పాటు టిఫిన్ సెంటర్లు, బట్టలషాపులు, కిరాణ దుకాణాల్లో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ కవర్లు వినియోగించడంపై ఆ సమయంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు పూర్తిస్థాయిలో దృష్టిసారించి దాడులు చేశారు. దీంతో కొన్ని నెలల పాటు ప్లాస్టిక్ కవర్ల వినియోగంను తగ్గించారు. ప్రస్తుతం ఆ రకమైన దాడులు ఎక్కడ లేకపోవడంతో మళ్లీ ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతునే ఉన్నాయి.

సింగిల్ యూజ్ వస్తువులపై నిషేదం

ప్రతీ రోజు వాడే స్ట్రాలు, ప్లాస్టిక్ వాటర్‌బాటిళ్లు, బ్యాగులు, ప్లేట్లు, కప్పులు, ప్యాకింగ్ కవర్లు తదితర సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ కిందికి వస్తాయి. వీటి వాడకాన్ని తగ్గించేందుకు నిషేదం సైతం ఉన్న అమలుకు మాత్రం నోచు కోవడం లేదు. ప్లాస్టిక్ వస్తువులు విక్రయించే వ్యాపారుల ట్రేడ్ లైసెన్స్‌లు రద్దుచేసే అధికారం ఉంటుంది. అలాగే విచ్చలవిడిగా వినియోగించే వారికి భారీ మొత్తంలో జరిమానా విధించే అవకాశం ఉంది. ప్లాస్టిక్‌ను ఎక్కువగా వినియోగించే టిఫిన్ సెంటర్లు, చికెన్, మటన్ లాంటి మాంసం దుకాణాలు, కురగాయల వ్యాపారులు, కిరాణ దుకాణాలు, హోటళ్లు, శుభకార్యాలకు సంబంధించి ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, కప్పులు, స్పూన్ల వంటివి విక్రయించే దుకాణాలపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పూర్తిస్థాయిలో నిషేధం అమలు జరిగేనా..!?

మున్సిపాలిటిలలో 120 మైక్రాన్ల కంటే తక్కువ మందమున్న ప్లాస్టిక్ కవర్లను వాడితే అధికారులు భారీగా జరిమానాలు విధించాల్సి ఉంటుంది.దుకాణాల్లో దొరికితే రూ.2500 నుంచి రూ.5 వేల వరకు జరిమానా విధించడంతో పాటు ట్రేడ్ లైసెన్స్‌ను రద్దు చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్‌ను వినియోగిస్తూ పట్టుబడినవారికి రూ.250 నుంచి 500 వరకు జరిమానా విధిస్తారు. పండగలు, ఇతర శుభకార్యాల్లో నిషేదిత ప్లాస్టిక్ వాడుతూ దొరికితే రూ.50 వేలవరకు జరిమానా వేస్తారు. ప్రతీ పౌరుడు ప్లాస్టిక్ నిషేదంపై స్వచ్ఛందగా ముందుకు రావాలని, ప్రతీ ఇంట్లో వివిధ అవసరాలకు వినియోగించేలా నూలు, జనపనార సంచులు కొనుగోలు చేయాలని, మార్కెట్‌కు వెళ్లేటప్పుడు విధిగా బట్టసంచులు వెంట తీసుకుపోతూ ప్లాస్టిక్ భూతాన్ని తరమి కొట్టేందుకు సహకరించాలని అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారే తప్ప పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నిషేదం అమలుపై మాత్రం దృష్టి సారించడం లేదు.

నేడు తొలి ఏకాదశి

● చాతుర్మాస వ్రతం ప్రారంభం

నిజామాబాద్ కల్చరల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): హిందూ సాంప్ర దాయంలో అత్యంత పుణ్యప్రదాయినిగా తొలి ఏకాదశిని భావిస్తారు. తొలి ఏకాదశి పర్వదినాన స్వామికి ప్రీతికరమైంది కావడంతో ఉపవాసంతో పూ జించడం ప్రత్యేకంగా భావిస్తారు. తొలి ఏకాదశి పర్వదినం నుంచి హిందూ సాంప్రదాయంలో పండుగలు, పర్వదినాలు ప్రారంభమవుతాయి. ఆలయాల్లో స్వామికి విశేష పూజలు నిర్వహించి స్వామిని యోగ నిద్రలోనికి తీసుకెళ్తారని శాస్త్రం చెబుతుంది. స్వామి నాలుగు నెలల పాటు యోగనిద్రలో ఉండి భక్తుల పూజలు అందుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. యోగనిద్రలో ఉన్న స్వామికి నాలుగు నెలల పాటు దేవాలయాలతో పాటు పీఠాధిపతులు, సన్యాసులు, మునీశ్వరులు చాతుర్మాస వ్రతాన్ని పాటిస్తారు. పురాణాల ప్రకారం శ్రీమహావిష్ణువు బలిచక్రవర్తికి ఇచ్చిన హామీ మేరకు నాలుగు నెలల పాటు పాతాళ లోకంలో యోగనిద్రలో ఉంటారని భక్తులు భావిస్తారు.

ఆలయాల్లో తొలి ఏకాదశి పూజలు..

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించనున్నారు. నాలుగు నెలల పాటు దేవతా మూర్తులు యోగనిద్రలో ఉండనుండటంతో ఏకాదశి రోజునే తులసీ, బిల్వ, వివిధ రకాల పుష్పాలతో పూజాది కార్యక్రమాలు జరుపనున్నారు. జిల్లా వ్యాప్తంగా వైష్ణవ క్షేత్రాలైన జెండా బాలాజీ మందిర్, భీంగల్ లక్ష్మీనర్సింహాస్వామి ఆలయం, బోధన్ వెంకటేశ్వర స్వామి ఆలయం, ఖిల్లా రఘునాథ ఆలయం, ఆర్మూర్ వెంకటేశ్వర ఆలయం, డిచ్‌పల్లి రామాలయం, నర్సింగ్‌పల్లి వెంకటేశ్వర ఆలయం, ఉత్తర తిరుపతి క్షేత్రం, సుభాష్‌నగర్ రామాలయం, నాందేవ్‌వాడ విఠలేశ్వర ఆలయం, బ్రహ్మపురి విఠలేశ్వర ఆలయం, నీలకంఠేశ్వర ఆలయం, శంభులింగేశ్వర ఆలయం, బోధన్ ఏకచక్రేశ్వర ఆలయాల్లో విశేష పూజలు జరుగనున్నాయి.

మద్నూర్: ఉమ్మడి మద్నూర్ మండలంలో వార్కారి సాంప్రదాయానికి సంబంధించిన భక్తులు అధికంగా ఉండడంతో ఆషాడ ఏకాదశి రోజు పండరీపూర్ వెళ్లి పాండు రంగనాథుని దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇక్కడి నుంచి పాదయాత్రతో పండరీపురం వరకు దిండి పేరుతో నెల రోజుల పాటు పాదయాత్ర నిర్వహించి ఆషాడ ఏకాదశి మహారాష్ట్రలోని పండరిపూర్‌కు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

● కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్ రెడ్డి

కమ్మర్‌పల్లి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా చదువుతో పాటు క్రీడల్లోను రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్ రెడ్డి అన్నారు. జాతీస్థాయి అండర్ 19 క్రికెట్ పోటీలకు కమ్మర్‌పల్లి మిసిమి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఉప్లూర్ గ్రామానికి చెందిన ఎనగందుల సౌమిత్ జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యార్థిని అభినందించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలవ్వకుండా బాగా చదివి ఉత్తమ విద్యార్థులుగా, క్రీడల్లో పాల్గొని మంచి క్రీడాకారుడిగా స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలి రవీందర్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సంజీవ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


కొడిచర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో నిలిచిన నీరు


కోటగిరిలో పందుల సంచారం


కోటగిరిలో పూడికతో నిండిపోయిన మురికి కాలువ

వ్యాధుల కాలం.. అప్రమత్తతే కీలకం

కోటగిరి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): కాలనుగుణ వ్యాధులు ముసిరే సమయం ఆసన్నమైంది. జూలై నుండి మూడు మాసాలు చాలా కీలకమని వైద్యులు చెబుతున్నారు. వర్షాలు కురుస్తుండడంతో జిల్లాలోని ఖాళీ స్థలాలు, కూలర్‌లలో నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి. వానాకాలంలో మరింత అప్రమత్తత లేకపోతే వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. ఇప్పటికే కోటగిరి ఉమ్మడి మండలంలో ఐదు డెంగ్యూ కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది.

● గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం

గ్రామాలలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. మురికి కాలువల్లో పూడిక పేరుకుపోయి రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తోంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ చిత్తడిగా మారి బురద గుంటలు దర్శనమిస్తున్నాయి. పంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో పారిశుధ్య పనులు చేపట్టేందుకు ముందుకు రాని పరిస్థితి నెలకొంది. పంచాయతీ కార్యదర్శులు నిధుల లేమితో పారిశుధ్య సమస్యలు పరిష్కరించేందుకు వెనుకాడే పరిస్థితి నెలకొంది. ఫలితంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

● దోమలతో మలేరియా

వానాకాలంలో దోమల కారణంగా మలేరియా, డెంగ్యూ కేసులు పెరగనున్నాయి. జూన్‌లో మలేరియా నివారణ పేరుతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మలేరియాకు కారణమయ్యే దోమ మరుగునీటిలో పెరుగుతుంది. వర్షాకాలంలో గ్రామాలలో మురుగునీరంత మడుగుల్లో నిల్వ ఉండడం వల్ల దోమలు విజృంభించేందుకు కారణమవుతుంది.

● డెంగ్యూ నివారణ ముఖ్యం

జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయి. కోటగిరి మండలంలోనే గత జూన్ నెలలో రెండు కేసులు నమోదు కాగా జూలైలో మరో మూడు కేసులు నమోదయ్యాయి. మండల కేంద్రంలోని పోలీస్ పక్కన ఓ ఇంటిలోని మహిళకు, బీసీ కాలనీలోని మరో మహిళకు, మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఓ యువకుడు డెంగ్యూ వ్యాధి బారిన పడ్డారు. గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ నీటి నిల్వ కారణంగా సమస్యలు తప్పడం లేదు. తాగి పడేసే కొబ్బరి బొండాలు, టీ కప్పులు, మురుగు నీటి నిల్వలు దోమలకు అనువుగా ఉంటున్నాయి. వీటిలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయి. దోమ కుట్టిన వెంటనే జ్వరం, కండరాల నొప్పులు, వాంతులు, దద్దుర్లు వంటి లక్షణాలు ఉంటాయి.

● సాధారణ జ్వరంతో ఇక్కట్లు

వర్షాకాలంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో సాధారణ జ్వరంతో బాధపడే వారే కనిపిస్తారు. వర్షాకాలంలో చాలా మంది జ్వరాల బారిన పడి ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి ఫ్లూ జ్వరం వస్తుంది. జలుబు, దగ్గు, అనయం శరీరంలో శక్తిని కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వైద్యులు చెబుతున్నారు.

● ఇలా చేస్తే మేలు

నీటి నిల్వ గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయాలి. దోమల లార్వాను నియంత్రించాలి. మురుగు కాల్వ పూడిక వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి. మందుల పిచికారి చేపట్టాలి. ప్రధాన కాలనీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలి. వార్డుల వారిగా పారిశుధ్య చర్యలను చేపట్టాలి. వ్యాధులు ప్రబలే ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలి.

● పారిశుధ్య సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు

శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో



గ్రామాలలో పారిశుధ్య సమస్యలు పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. పరిసరాల పరిశుభ్రతపై గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నాము. ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి.

యూరియా కృత్రిమ కొరత

● సిండికేట్ అయిన ఎరువుల వ్యాపారస్తులు



ఎరువుల బస్తాలు

జుక్కల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండలంలో ఎరువుల వ్యాపారస్తులు యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు రైతులు ఆరోపించారు. ఎరువుల వ్యాపారస్తులు సిండికేట్‌గా ఏర్పడి అమాయక రైతులను గుర్తించి యూరియా ఎరువులను అధిక ధరకు విక్రయించి వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధన మేరకు యూరియా ఒక బస్తా 267 రూపాయలకు విక్రయించాలని నిబంధన ఉంది. మార్కెట్‌లో యూరియా కొరత ఏర్పడడంతో వ్యాపారస్తులు సిండికేట్‌గా మారి రూ.350లకు యూరియా విక్రయిస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత రెండు రోజుల క్రితం సొసైటీకి ఒక లారీ యూరియా ఎరువులు రావడంతో రైతులు ఒకరోజులోనే తీసుకున్నారు. కొందరు దళారులు సొసైటీలో ఎరువులు తీసుకొని బ్లాక్ మార్కెట్‌లో విక్రయించినట్లు విశ్వసనీయ సమాచారం ఉంది. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు జుక్కల్ మండలం రైతులకు యూరియా దిగుమతి చేసిపంపిణీ చేయాలని రైతులు కోరారు.

● అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటాం

జుక్కల్ మండలంలో వివిధ గ్రామాలలో పంటలు సాగు చేసే రైతులకు తీ మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంది సొసైటీలకు యూరియా తక్కువ మోతాదులో రావడంతో రైతులకు డిమాండ్ పెరిగింది మార్కెట్‌లో యూరియా కొరత ఉన్న మాట వాస్తవమే అని ఆమె అన్నారు. అధిక ధరలకు విక్రయించే వ్యాపారస్తులను గుర్తించి తగు చర్య తీసుకుంటాం.

- మహేశ్వరి, వ్యవసాయ అధికారి, జుక్కల్

రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

తాడ్వాయి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ప్రతి గ్రామంలోని రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా అధ్యక్షులు పైడి విట్టల్ రెడ్డి అన్నారు. ఈయన శనివారం మండల కేంద్రంలోని భారతీయ కిసాన్ సంఘ్ తాడ్వాయి మండల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ రైతు రుణమాఫీ చేయాలని, యూరియా కొరత లేకుండా చూడాలని, పొలాలకు వెళ్లే రోడ్లు ఉపాధి హామీ కింద వేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, కార్యదర్శి సంతోష్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

లింగంపేట ఎస్సైగా దీపక్‌కుమార్ బాధ్యతలు

లింగంపేట,జూలై 5 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట ఎస్సైగా శనివారం దీపక్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. లింగంపేట ఎస్సైగా పని చేసిన వెంకట్‌రావును వీఆర్‌కు పంపించారు. దీపక్ కుమార్ కరీంనగర్ నుంచి లింగంపేటకు బదిలీపై వచ్చారు.

నాగిరెడ్డిపేట ఎస్సైగా భార్గవ్ గౌడ్

నాగిరెడ్డిపేట, జూలై 5 (ఆంధ్రజ్యోతి):నాగిరెడ్డిపేట ఎస్సైగా ఐ.భార్గవ్‌గౌడ్ శుక్రవారం రాత్రి పదవి బాధ్యతలు స్వీకరించారు. నాగిరెడ్డిపేట ఎస్సైగా పని చేసిన మల్లారెడ్డి జూన్ 30వ తేదీన పదవీ విరమణ పొందారు. దీంతో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో హెడ్ కాని స్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మనోహర్‌రావుకు తాత్కాలికంగా ఇన్‌చార్జి ఎస్సైగా బాధ్యతలు అప్పగించారు. కాగా కరీంనగర్‌లో ఎస్సై శిక్షణ పూర్తి చేసుకున్న భార్గవ్‌గౌడ్‌ను కామారెడ్డి జిల్లాకు కేటాయించగా ఎస్సైల నియామకాల్లో భాగంగా జిల్లా ఎస్పీరాజేష్ చంద్ర, భార్గవ్‌గౌడ్ ను మొదటి పోస్టింగ్ నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్‌కు ఎస్సైగా నియమించడంతో భార్గవ్ గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టారు.

రామారెడ్డి ఎస్సైగా లావణ్య

రామారెడ్డి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐగా లావణ్య శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు నసురుల్లాబాద్ నుంచి రామారడ్డి బదిలీ పై వచ్చినట్లు వివరించారు. ఇది వరకు ఎస్సై రాజారాం బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం నూతన ఎస్సై రాజారాం బదిలీపై వెళ్లారు.

సదాశివనగర్ ఎస్సైకి సన్మానం

సదాశివనగర్ , జూలై 5(ఆంధ్రజ్యోతి): సదాశివనగర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పుష్పరాజ్‌ను మండలంలని పలుగ్రామాల నాయకులు, యువకులు శనివారం సన్మానాలతో ముంచెత్తారు. మండలంలోని ఉత్తునూర్ సింగిల్ విండో చైర్మన్ ప్రభాకర్‌రావు, మాజీ ఎంపీటీసీ రాంచందర్‌రావు, మండలకేంద్రానికి చెందిన పలువురు నాయకులు ఎస్సైని సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అన్నిగ్రామాల్లో నాయకులు, యువకులు, ప్రజలే శాంతిభద్రతల పట్ల పోలీసులకు పూర్తి సమాయ సహకారాలను అందించాలన్నారు. చిన్నచిన్న సమస్యలుంటే సర్దుకుపోవాలన్నారు.

గిరిజన సంఘం మండల అధ్యక్షుడిగా మోతీరాంనాయక్

గాంధారి, జూలై 5(ఆంధ్రజ్యోతి):గాంధారి మండల గిరిజన సంఘం మండల అధ్యక్షునిగా తేజవాత్ మోతిరాంనాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మండల కేంద్రంలో ఆయనను గిరిజన నాయకులు సన్మానించారు.కార్యక్రమంలో పీఎంపీలుజగదీష్‌రెడ్డిరాజు,రమేష్, నీలరవి పాల్గొన్నారు.

బంజరా సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

లింగంపేట,జూలై 5 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండల ఆల్ ఇండియా బంజరా సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సురేందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా దేవిదాస్, ప్రధాన కార్యదర్శిగా సర్వన్, ఉపాధ్యక్షునిగా చంద్రునాయక్, భీమానాయక్, కోషాధికారిగా మోతీరాం, గౌరవ అధ్యక్షునిగా గోపాల్‌లను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు సురెందర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఎన్నికల అధికారి మోతిసింగ్‌లతో పాటు మండలంలోని వివిద తండాల గిరిజనులు పాల్గొన్నారు.

పిచ్చి మొక్కల తొలగింపు

రామారెడ్డి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండల కేంద్రంలో శనివారం ఎంఆర్‌పీఎస్ జెండా కార్యక్రమం చేయడానికి గద్దె చుట్టూ ఉన్న గడ్డి పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా పరిసరాలను క్లీన్ చేశారు. ఈ కార్యక్రమంలో మం డల అధ్యక్షుడు ఏనగుర్తి రాజనర్సయ్య, మండల ఉపాధ్యక్షుడు కాస్తరి సైలేష్, మం డల మహిళా అధ్యక్షురాలు బాణపురం లావణ్య, ఉపాధ్యక్షురాలుపద్మ, జిల్లా నాయకుడు యాదగిరి, సాయి వరుణ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీడీ కంపెనీ మేనేజర్‌కు సమ్మె నోటీసు అందజేత

దోమకొండ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 9న దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా శని వారం దోమకొండ దేశా యి బీడీ కంపెనీ మేనే జర్‌కు తెలంగాణ బ హుళజన బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స మ్మె నోటీసును అందజేశా రు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సిద్ధరాములు, ఉపాధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ ఈ నెల 9న జరిగే జాతీయ సమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. బీడీ పరిశ్రమపై పెట్టిన ఆంక్షలను ఎత్తివేయాలని, జీఎస్టీ, కోప్టా చట్టం రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శంకర్, మారుతీ, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



సమ్మెనోటీసు అందజేస్తున్న కార్మికులు

బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులు



నాయిని లాస్యరెడ్డి



తోట నిక్షయ్



శ్రీవాణి



సంజన



రుషికేష్

రామారెడ్డి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం గిద్ద ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నాయిని లాస్య రెడ్డికి త్రిబుల్ ఐటీ బాసర నందు సీటు వచ్చిందని శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కష్టపడి ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు త్రిబుల్ ఐటీ రంగంలో సీట్లు పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థినికి జూలై ఏడవ తేదీన అడ్మిట్ కానున్నట్లు తెలిపారు. గ్రామస్తుల సహకారంతో ఈ సంవత్సరం పదవ తరగతి అడ్మిషన్ కానున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థుల సంఖ్య 101కి చేరుకున్నందుకు కూడా సంతోషిస్తున్నామని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

లింగంపేట: లింగంపేట మండలం నుంచి మొత్తం ఐదుగురు బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికయ్యారు. లింగంపేట మైనారిటి బాలుర గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్‌రాములు తెలిపారు. పాఠశాలకు చెందిన తోట నిక్షయ్, పీ. రాహుల్‌లు ఎంపికైనట్లు ఆయన తెలియజేశారు. త్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మాణించారు. బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలని ప్రిన్సిపాల్ వారికి సూచించారు. మండల కేంద్రంలోని బాలికల పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి తెలిపారు. పాఠశాలకు చెందిన తేజశ్విని, శ్రీవాణి, సంజనలు ఎంపికైనట్లు ఆమె తెలియజేశారు.

సదాశివనగర్: రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ బాసరకు మండలంలోని అన్నిపాఠశాలల నుండి 22మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈవో యోసఫ్ శనివారం తెలిపారు. సదాశివనగర్ ఆదర్శపాఠశాల నుండి 12మంది విద్యార్థులు, కల్చరాల్ పాఠశాల నుండి 5గురు విద్యార్థులు, ఉత్తునూర్ పాఠశాల నుండి ఇద్దరు, పద్మాజీవాడి ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు ఎనికయ్యారని తెలిపారు. ఆదర్శ పాఠశాల నుండి శరణ్య, గౌతమి, వర్షిత, లక్ష్మీప్రసన్న, హాసిని, శ్రీకర్, హర్షవర్ధన్, రాహుల్‌గాంధీ, సంజన, కీర్తి, మధుమిత, పర్ణిక ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాజారెడ్డి తెలిపారు. ఎంపికైనా విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

భిక్కనూరు: భిక్కనూరు మండలకేంద్రంలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలకు చెందిన బూర్ల రుషికేష్ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ రేణుకుమార్, ప్రిన్సిపాల్ అశోక్‌యాదవ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల నుంచి బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు రుషికేష్‌కు అభినందనలు తెలియజేశారు. రుషికేష్ పాలిసెట్‌లో సైతం రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

పెద్ద కొడప్‌గల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): పెద్ద కొడప్‌గల్ నూతన ఎస్‌ఐ గా బాధ్యతలు స్వీకరించిన అరుణ్‌ను శనివారం మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు సన్మానించారు. అనంత రం ఎస్‌ఐ అరుణ్ మాట్లాడుతు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబయ్య, రాంచందర్, శ్రీనివాస్, సాయిలు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ ఎస్సైగా నవీన్ చంద్ర బాధ్యతల స్వీకరణ

జుక్కల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్సైగా నవీన్ చంద్ర శనివారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎస్సై భువనేశ్వర్ దేవుని పలికి బదిలీ అయ్యారు. అనంతరం నూతన ఎస్సై నవీన్ చంద్ర మాట్లాడుతూ జుక్కల్ మండలంలో శాంతి భద్రతలకు కృషి చేస్తానని ఆయన అన్నారు. మండల ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ఎల్లారెడ్డి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా పద్మ పండరిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కార్యవర్గ సభ్యులు పర్స కాశీరాం, పట్టణ అధ్యక్షుడు విద్యా రవి కుమార్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా గుజ్జరి లక్ష్మీనారాయణ , షేర్ల విట్టల్, కోశాధికారిగా ఆంజనేయులు, కార్యదర్శిగా సాయిలు, ముఖ్య సలహాదారులుగా గంజి లక్ష్మీనారాయణ పాపయ్య, డైరెక్టర్లు సంగ మేశ్వర్, గణపతి, నారాయణ, ఈశ్వర్, లింగమూర్తి, మహిళా డైరెక్టర్‌గా అరుణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

రెండు లారీలు ఢీకొని ఒకరి మృతి

కామారెడ్డిటౌన్, జూలై 5(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలం ఎన్‌హెచ్ -44 రోడ్డు బ్రిడ్జి వద్ద గల సర్వీస్ రోడ్డుపై రెండు లారీలు ఢీకొని ఒకరు మృతిచెందగా మరో ఇద్దరికి గాయాలైనట్లు దేవునిపల్లి పోలీసులు తెలిపా రు. రామారెడ్డి బ్రిడ్జి వద్ద గల సర్వీస్ రోడ్డుపై ఓ లారీ మెయిన్‌రోడ్డు నుంచి సర్వీస్ రోడ్డులోకి వెళ్లి తిరిగి వెనుకవైపు లారీ స్పీడ్‌గా వస్తుండగా వెనుక నుంచి వస్తున్న మరో లారీని ఢీకొట్టడంతో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఓంకార్‌పార్టీ(33) మృతి చెందాడు.మధ్యప్రదేశ్‌రాష్ట్రానికి చెందిన అఖిలేష్, మహేష్‌లు గాయపడగా చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటనపై కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నామని దేవునిపల్లి పోలీసులు తెలిపారు.

భిక్కనూరు పోలీసుస్టేషన్‌లో పోలీసుల శ్రమదానం

భిక్కనూరు, జూలై 5(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు పోలీసుస్టేషన్‌లో ఎస్పీ రాజేష్‌చంద్ర ఆదేశాల మేరకు సీఐ సంపత్‌కుమార్, ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసుస్టేషన్‌లో శనివారం శ్ర మదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుస్టేషన్ ఆవరణోల, పరిసరాలలో పిచ్చిమొక్కలను శుభ్రం చేసి రోడ్లను ఊడ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు స్టేషన్‌లో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎల్లారెడ్డి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 7న జరిగే 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మంథని సామెల్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎన్నో అవమానాలు అవ రోధాలు ఎదుర్కొంటూ ముందుకు సాగుతుందని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పద్మారావు, మండల అధ్యక్షుడు శివానందం, నాగమయ్య, రాజు, బాల్‌రాజ్, సింధు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో ఆర్‌టీఎఫ్ఎంఎస్ దోహదపడుతుంది

కామారెడ్డిటౌన్, జూలై 5(ఆంధ్రజ్యోతి): నాణ్యమైన విద్యుత్ సరాఫరా అందించడానికి రియల్ టైం ఫీడర్ మానిటరింగ్ సిస్టం (ఆర్‌టీఎఫ్ఎంఎస్) ఎంతగానో దోహదపడు తుందని కామారెడ్డి సర్కిల్ సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. రియల్‌టైంలో ఖచ్చితమైన సమాచారం పొంద గలుగుతామని త ద్వారా వేగవంతంగా చర్యలు చేపట్ట వచ్చని, ఫీడర్‌ల పర్యవేక్షణ, త్వరితగతిన ప్రతిస్పందించడం ద్వారా అంతరాయాలు గణనీయం గా తగ్గించ వచ్చని తెలిపారు. ఈ సాంకేతిక వలన స్కాడా కంట్రోల్ రూం నుంచి నిర్వహించవచ్చని,రియల్ టైంలో విద్యుత్ అంతరాయ సమా చారాన్ని ఫీల్డ్ సిబ్బం దికి తెలియపరిచి అతి తక్కువ సమయంలో విద్యుత్ సరాఫరాను పునరుద్దరించడం జరుగుతుందని తెలిపారు. ఓవర్ లోడ్ హెచ్చరికలు ఫీల్డ్ సిబ్బందికి రియల్ టైంలో తెలియజే యడం, విద్యుత్ వినియోగం,వోల్టెజ్ లెవల్స్ మొదలైన వివరాలు రియల్ టైంలో సేకరించడం జరుగుతుందని తెలిపారు. మొదట ఎన్ పీడీసీఎల్ పరిధిలో 100 సబ్‌స్టేషన్‌లు గుర్తించామని, సర్కిల్ పరిధి లో 26 సబ్‌స్టేషన్ పనులు పూర్తికాగా మరో 7 సబ్‌స్టేషన్ పనులు జరుగుతున్నాయిన తెలిపారు.

పాఠశాలలో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

తాడ్వాయి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): భారత ప్రధానిగా నరేంద్ర దామోదర్ మోదీ గత 11 సంవత్సరములు పూర్తిచేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఎండ్రీయల్ గ్రామంలో మొక్కలు నాటారు, రాష్ట్ర ఆర్టికల్చర్ కన్వీనర్ అధ్యక్షుడు పాటిమీది గంగారెడ్డి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల బీజేపీ అధ్యక్షు డు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్ రావ, హోటల్ శ్రీను, బూత్ అధ్యక్షులు సంతోష్ రావు, మండల కార్యదర్శి రాజాగౌడ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు దత్తాత్రేయ, బీజేపీ నాయకులు మల్లారెడ్డి, బాల్ రెడ్డి, పి.రవీందర్ రెడ్డి, రాజశేఖర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు రహదారి నియమాలు పాటించాలి

పెద్ద కొడప్‌గల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మండల పరిధి గుండా 161వ జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు రహదారి నియమాలు పాటించి వాహనాలు నడపాలని ఎస్‌ఐ అరుణ్ సూచించారు. శనివారం మండలంలోని అంజనీ గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. దీంతో పాటుగానే వాహనాలకు సంబందించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు.

బీర్కూర్‌లో గోరింటాకు సంబరాలు

బీర్కూర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని ఇంటర్ నేషనల్ డాన్ బాస్కో స్కూల్‌లో శనివారం గోరింటాకు సంబరాలు జరుపుకున్నారు. ఆషాఢ మాసం సందర్భంగా గోరింటాకు సంబరాలు జరుపుకున్నట్లు ఉపాద్యాయులు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థినులకు గోరింటాకు పెట్టించి గోరింటాకు పెట్టుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఆషాఢ మాసం ప్రాముఖ్యత గురించి విద్యార్థినులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామ్, ఎం. సాగర్, ఉపాద్యాయులు, రామకృష్ణ, సౌందర్య, స్రవంతి, అక్షర, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పలకలు, బలపాలు పంపిణీ

బీర్కూర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ చిన్నారులకు పలకలు, బలపాలు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రమేష్, సెక్రటరీ రవీందర్ జెట్టి, ట్రెజరర్‌గా గాలయ్య తదితరులు ఉన్నారు.

అడవి లింగాల గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో

ఎల్లారెడ్డి రూరల్, జూలై 5(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిదిలోని అడవి లింగాల గ్రామాన్ని శనివారం ఎల్లారెడ్డి ఎంపీడీవో ప్రకాష్ సందర్శించారు. గ్రామం లోని నర్సరీ, అంగన్‌వాడి కేంద్రం, ఇందిరమ్మ ఇళ్లు, తదితర గ్రామంలోని విభాగా లను తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు, గర్భిణీలకు బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి వారిని నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శంకరయ్య, అంగన్‌వాడీ టీచర్ శిరీష, ఆశావర్కర్ మంజుల పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి



కేటీఆర్‌ను కలిసిన జిల్లా నాయకులు

మహమ్మద్‌నగర్,జూలై 5(ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లా నాయకులకు సూచించారు. శనివారం ఉమ్మడి జిల్లాల మాజీ జడ్పీ చైర్మన్ దాపేదర్‌రాజు, జిల్లా అధ్యక్షుడు ముజిబొద్దిన్‌లు ఆయనను కలిశారు. కేసీఆర్ ఆరోగ్యపరిస్థితుల గురించి కేటీఆర్‌ను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని, కష్టపనిచేసేవారికి పార్టీ టికెట్ ఇవ్వాలని,వారికి పార్టీపరంగా అండగా నిలబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని తెలిపారు.

ఘనంగా మొహరం పండుగ

రామారెడ్డి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంతో రెడ్డిపేట్, మద్దికుంట, పోసానిపేట్, ఉప్పల్వాయి, గిద్ద, మోషంపూర్, ఉప్పల్ వాయి, అన్నారంతోపాటు పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు శనివారం వైభవంగా మొహరం పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మొహరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా రామారెడ్డి ఎస్సై లావణ్య నేపథ్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గ్రామాల్లో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించాలి

(5వ పేజీ తరువాయి)

ద్వారా బోర్లను వేయించాలని తెలిపారు. ఎల్లారెడ్డిలో ఉన్న సోషల్ వెల్ఫర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రాథమిక సమస్యలను ఆర్‌డీఓ ఆధ్వర్యంలో పరిశీలించి వాటితో పాటు ఆ విద్యాలయంలో ఉన్న ఇతర సమస్యలను కూడా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం కలెక్టర్ ఆశీష్ సాం గ్వాన్ మాట్లాడుతూ బెస్ట్ అవలబుల్ స్కూల్స్ ను విజిట్‌చేసి అమలుచేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులలో బాధితులకు మరింత వేగంగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని, ఎస్సీ,ఎస్టీల నిధులు సరిగా వినియోగమయ్యేలా చూస్తామని, భూభారతి యాక్ట్ ద్వారా ఎస్సీ,ఎస్టీ అసైన్డ్ భూముల వివాదాలను పరిష్కరిస్తామని, ఇందిరమ్మ ఇండ్లలో ఎస్సీ,ఎస్టీ వారికి తగిన ప్రాధాన్యం ఉండేలా చూస్తున్నామన్నారు.

● కమిషన్ చైర్మన్ దృష్టికి పలు ఫిర్యాదులు

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో జరిగిన అక్రమ నియామకాలపై విచారణ చేసి అధికారులపైన తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ వెంకటయ్య దృష్టికి బీవీఎం విద్యార్థిసంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్ తీసుకెళ్లారు. కళాశాలలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా రిక్రూట్‌చేశారని తెలిపారు.గతంలో ఎస్సీ,ఎస్టీ కమీషన్ నుంచి ఉద్యోగాల భర్తీ ఆపాలని నోటిసులు వచ్చిన యాదావిధిగా రిక్రుట్‌మెంట్‌చేశారని దీంతో కొందరు ఎస్సీ,ఎస్టీలు నష్టపోయారని తెలిపారు. అర్హతలేని వారికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.కామారెడ్డి మున్సిపల్‌లో పనిచేస్తున్న ఎఫ్‌బీఓ శ్యామ్‌పై పడిన నిందలతో ఉద్యోగం నుంచి తాత్కలికంగా తీసివేశారని అతనికి ఇంత వరకు ఉద్యోగం కేటాయించడం లేదని పలువురు కమీషన్ చైర్మన్ దృష్టికి తీసుకుపోవడంతో కమీషనర్‌కు వివరణ కోరారు. నిజానిజాలు బయటకు వచ్చేవరకు అతనిని ఉద్యోగంలోకి తిరిగి తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా గాంధారి మండలంలో ఓ ఇంటి స్థలం విషయంలో తెలంగాణ ఎరుకల గిరిజన హక్కుల ఐక్యపోరాట సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాయికుమార్ అట్రాసిటి కేసు అయిన తప్పించుకుని కొందరు తిరుగుతున్నారని పైగా వృద్దురాలు దాడి చేసిందని కేసు నమోదుచేశారని కమీషన్ చైర్మన్‌కు తెలిపారు. దీంతో బాధితులకు తగిన న్యాయం చేసేవిధంగా అధికారులు చూడాలని తెలిపారు. ఇలా పలువురు వారివారి ఫిర్యాదులను కమీషన్ చైర్మన్ దృష్టికి తీసుకురావడంతో అధికారులు ఆయా ఫిర్యాదులపై సమగ్రంగా విచారణ జరిపి వివరాలు తెలియపరచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీరాజేష్‌చంద్ర, ఏఎస్పీ చైతన్య రెడ్డి, కమిషన్ సభ్యురాలు నీలాదేవి, అదనపు కలెక్టర్‌లు విక్టర్,చందర్‌నాయక్, ఆర్‌డీఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గురుస్థానం అత్యంత పవిత్రమైంది

● ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ ప్రకాష్‌జీ



మద్నూర్ గురుపూజోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ప్రచారక్

మద్నూర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో గురు స్థానం అత్యంత పవిత్రమైంది. తల్లిదండ్రులు శరీరాన్ని ప్రసాదిస్తే గురువు ఆ శరీరానికి జ్ఞానబిక్షను ప్రసాదించి జన్మ సార్థకత వైపు పయనింప చేస్తారని. అందుకే మన సనాతన ధర్మంలో తల్లిదండ్రుల తర్వాత గురువుకు స్థానాన్ని కల్పించడం జరిగిందని వారిని త్రిమూర్తుల స్వరూపంగా భావిస్తామని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కామారెడ్డి జిల్లా ప్రచారక్ ప్రకాష్ జీ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్య సమాజ్ మందిరంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రచారక్ స్వయం సేవకుల ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచానికి జ్ఞానమందించి మార్గదర్శం చేయగల గొప్ప విజ్ఞాన సంపద వేదాలలో ఉందని, ఈ విజ్ఞానం అనేది అనేక గురువుల పరంపర ద్వారా తరతరాలకు మార్గదర్శనం చేయడం జరిగిందని సూచించారు. ఈ విశాల వేద జ్ఞానాన్ని వేదాలుగా విభజించి ప్రపంచానికి అందించిన మహర్షి వ్యాసుడు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆషాడ పౌర్ణమి నాడు గురు పౌర్ణమి, లేదా వ్యాస పౌర్ణమిగా గురుపూజ జరుపుకోవడం సాంప్రదాయమని గుర్తు చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘంలో పరమ పవిత్ర భగవద్వజాన్ని గురువుగా స్వీకరించడం జరిగిందని అనేకమంది మహనీయులు ఈ పవిత్ర భారత భూమిలో జన్మించినప్పటికీ వారిని గురువుగా స్వీకరించలేదు. ఎందుకంటే వారందరూ కూడా హిందూ సంస్కృతి చిహ్నమైన భగవద్వాజ ఛాయల నుంచి ధర్మరక్షణకు పాటుపడ్డారని అందుకే ఆర్ఎస్ఎస్ భగవద్వజాన్ని గురువుగా ఆరాధిస్తుందని తెలిపారు. భగవద్వజాన్ని చూడగానే మనకు మనం పరంపరాగత చరిత్ర స్ఫూరణకు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఖండ కార్యవహ జూబ్రే సంజు, గ్రామ పెద్దలు, స్వయంసేవకులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్ - కన్నప్ప
ప్రియా 70 - 8 వసంతాలు
ప్రియా 35 - కుబేరులు

బాన్సువాడ

మహేశ్వరి - కుబేర
వెంకటేశ్వర - కన్నప్ప

చికెన్ ధరలు



రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

